అంతా పచ్చమయం



చేపలు, మాంసం మార్కెట్ షెడ్డులకు వేసిన పచ్చరంగు



డ్రైనేజీ కరకట్టపై నిర్మించిన తాత్కాలిక రేకుల షెడ్లు

- చేపల మార్కెట్‌కు టీడీపీ రంగు
- డ్రైనేజీ కరకట్టపై చేపల మార్కెట్ షెడ్డుల నిర్మాణం
- రూ.4 లక్షలు ప్రజల సొమ్ముతో తాత్కాలిక షెడ్డులు

వేటపాలెం: కూటమి ప్రభుత్వానికి రాష్ట్రంలో నాయకత్వం వహిస్తోన్న టీడీపీకి చెందిన నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా గ్రామ వార్డు సచివాలయాలకు పార్టీ రంగులు వేశారని ఏకంగా హైకోర్టును ఆశ్రయించారు. అయితే ప్రస్తుతం అందుకు విరుద్ధంగా.. ఏకంగా చేపలు, మాంసం విక్రయించే మార్కెట్‌కు చెందిన రేకుల షెడ్డుల గుంజలకు సైతం పచ్చ రంగులు పులిమిపెట్టారు. దీనికి పంచాయతీ అధికారులు సహరిస్తుండటం గమనార్హం. కాగా రామన్నపేట దగ్గరలో చీరాల- ఒంగోలు రోడ్డు పక్కన స్ట్రయిట్ కట్ డ్రైనేజీ కరకట్టను ఆక్రమించి పంచాయతీ అధికారులు చేపలు.. మాంసం మార్కెట్ షెడ్డులు నిర్మించారు. ఈ షెడ్డు నిర్మాణానికి ఏకంగా 15వ పంచవర్ష ప్రణాళిక నిధులు ఖర్చు చేశారు. అంటే కంచే చేను మేస్తే సామెతలా తయారైంది దీని పరిస్థితి. డ్రైనేజీ కరకట్టల ఆక్రమణలను అడ్డుకోవాల్సిన సంబంధిత శాఖాధికారులు ఆటు వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. ప్రస్తుతం నిర్మించిన మార్కెట్ షెడ్డుకు రూ. 4 లక్షలు ఖర్చు చేశారు. రాబోయే కాలంలో డ్రైనేజీ ఆధునికీకరణ చేసే సమయంలో కరకట్టపై వేసిన మార్కెట్ షెడ్డులను తొలగించాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీకి సంబంధించిన రూ. 4 లక్షల నిధులు తాత్కాలిక మార్కెట్ షెడ్డుల నిర్మాణంతో నిరుపయోగం కానున్నాయని గ్రామ ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలంలో శాశ్వత ప్రాతిపదికన మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇప్పటి కైనా మార్కెట్ షెడ్డులకు వేసిన పచ్చరంగులు తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డ్రైనేజీ భూమిని ఆక్రమించి నిర్మించిన ఈ మార్కెట్ షెడ్డును ఏకంగా స్థానిక ఎమ్మెల్యే ప్రారంభించడాన్ని ప్రజల విమర్శిస్తున్నారు.

సంక్షిప్తంగా

ఆర్‌ఓ ప్లాంట్ అవినీతిపై విచారణ

కారంచేడు: మండలంలోని కుంకలమర్రు గ్రామంలో ఆర్‌ఓ ప్లాంట్ నిర్మాణ విషయంలో అవినీతి జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులపై చీరాల ఆర్డీఓ చంద్రశేఖరనాయుడు శుక్రవారం విచారణ చేపట్టారు. బాపట్ల ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ థామస్, ఏపీ సీపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రభాకర్, ఎంపీడీఓ కె. నేతాజీ, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా రమాబాయి అంబేడ్కర్ జయంతి

అద్దంకి రూరల్: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ సతీమణి రమాబాయి 127 వ జయంత్రి కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి రమేష్‌బాబు, పీసీహెచ్ కోటయ్య, షేక్ మస్తాన్, జ్యోతి చంద్రమౌళి, చెన్నుపల్లి నాగేశ్వరరావు, జ్యోతి శ్రీమన్నారాయణ, అంకం నాగరాజు పాల్గొన్నారు.

రైతు గుర్తింపు కార్డులకు దరఖాస్తు చేసుకోండి

కారంచేడు: మండలంలోని 14 గ్రామాల పరిధిలోని 12 రైతు సేవా కేంద్రాల రైతులు గుర్తింపు కార్డుల కోసం అర్జీలు పెట్టుకోవాలని వ్యవసాయాధికారి కె. సుధీర్‌బాబు ఒక ప్రకటలో తెలిపారు.యూనిక్ నంబర్ల ఆధారంగానే సంక్షేమ పథకాలు వస్తాయన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం మాఘ మాసం మృగశిర నక్షత్రం నవమి తిథి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ తిమ్మనాయుడు శుక్రవారం తెలిపారు. క్షేత్రప్రాధాన్యం ఉన్న శనివారం ఆంజనేయ స్వామికి ఇష్టమైన ఆకు పూజ చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని చెప్పారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సువర్చలా సహిత దక్షిణాభిముఖ ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తాం

ఇంకొల్లు(చినగంజాం): ఇంకొల్లు కడవకుదురు రోడ్డులోని మురుగు కాలువపై బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని గ్రామీణ నీటిపారుదల శాఖాధి కారి డి. సతీష్ చంద్ర అన్నారు. శుక్రవారం ఇంకొల్లు పరిధిలోని మురుగు కాలువలు పరిశీలించారు. ఏఈ జ్యోతి, కార్యదర్శి అడ్డగడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అనంతవరం పాఠశాల తనిఖీ



పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

యద్దనపూడి: మండలంలోని అనంతవరం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ పి. లక్ష్మీనారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం తీరు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే చర్యలు



రేషన్ డీలర్లకు సూచనలిస్తున్న డీఎస్ఓ విలియమ్స్

చీరాల టౌన్: పేదలకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, కందిపప్పు, పంచదార కార్డుదారులకు ఇవ్వాలని, బియ్యాన్ని కొనుగోలు చేసినా, అక్రమ రవాణాకు పాల్పడినా పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి ఈబీ విలియమ్స్ హెచ్చరించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ డి.అర్జున్ ఆధ్వర్యంలో చీరాల నియోజకవర్గంలోని రేషన్ డీలర్లతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. పేద ప్రజలకు అందించాల్సిన బియ్యం, రేషన్‌సరుకులను బియ్యం అక్రమార్కులతో కలిసి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. రేషన్‌డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లతో కుమ్మక్కై రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి అక్రమ రవాణా చేస్తున్నారనే ఫిర్యాదులు వస్తున్నాయని అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించమన్నారు. ప్రతి రేషన్ డీలర్లు స్టాక్ బోర్డు, రిజిస్టర్‌లో స్టాక్ వివరాలు నమోదు చేయాలని, ప్రతి కార్డుదారునికి రేషన్ సరుకులు సక్రమంగా అందించాలన్నారు. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసినా, అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రేషన్ దుకాణాలను రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు తనిఖీ చేయడంతో పాటు పోలీసుల సహాయంతో రాత్రిపూట పెట్రోలింగ్ చేస్తున్నామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గీతారాణి, చీరాల పట్టణం, రూరల్, వేటపాలెం మండలాలకు చెందిన రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

ఫ్రైడే.. డ్రైడే పటిష్టంగా నిర్వహించండి



స్వర్ణ ఎస్సీ కాలనీ సమీపంలోని చెత్త పరిశీలిస్తున్న వైద్య సిబ్బంది

కారంచేడు: గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా ప్రభుత్వం చేపట్టిన ఫ్రైడే-డ్రైడేలను సిబ్బంది పటిష్టంగా నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ ఎం.శాలిని అన్నారు. శుక్రవారం మండలంలోని స్వర్ణ పీహెచ్‌సీ పరిధిలోని వైద్య సిబ్బందితో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో వైద్య సేవలందించే ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశలు ప్రజల్లో ఆరోగ్య, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతలో శ్రద్ధ చూపాలన్నారు. స్వర్ణ, కొడవలివారిపాలెం గ్రామాల్లో వైద్య సిబ్బంది ఈ ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ఎన్‌సీడీ-సీడీ సర్వేను కూడా వైద్య సిబ్బంది ముమ్మరం చేయాలని సూచించారు. ఎవరి పరిధిలో వారికి అప్పగించిన లక్ష్యం సాధించేలా సిబ్బంది పని చేయాలన్నారు. ఎంపీహెచ్ఈఓ వి. నాగేశ్వరరావు, హెచ్ఈ మీనాకుమారి, హెచ్‌వీ మాధురీసిఫోరాలు పర్యవేక్షించారు. ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు



బహుమతులు అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు

జె.పంగులూరు: రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థులకు ఆర్టీసీ అధికారులు శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. అద్దంకి డిపో సీఐ ఎస్‌కే మహబూబి మాట్లాడుతూ విద్యార్థులు క్షేమమైన ప్రయాణాలు పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రయాణికులు సంక్షేమం కోసం ఆర్టీసీ అనేక పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. క్విజ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు చందలూరు గిరిజ, ఆర్టీసీ డ్రైవర్లు సుధాకర్, రత్నం, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్ఠ కార్యక్రమాలు



బాలాలయ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తున్న పండితులు, పాల్గొన్న భక్తులు

చినగంజాం: స్థానిక భూ సమేత భావన్నారాయణ స్వామి ఆలయం ప్రాంగణంలో శుక్రవారం సీతారామ స్వామి బాలాలయ ప్రతిష్ఠా మహోత్సవం పురస్కరించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పురోహితులు అగ్నిహోత్రం వెంకటశేషాచార్యులు, ఆలయ పూజారి మోహన లక్ష్మీ నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, పంచగవ్య ఆరాధన, అభిషేకాలు, సాయంత్రం అఖండ స్థాపన, దీక్ష, మహీ పూజ, దేవతాహ్వానం, అంకురారోపణ తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వలివేటి రామానుజం, మోటుమర్రి రామసుబ్బారావు దంపతులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణ ముఖ్యం



ద్రోణాదులలో మిర్చి పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ, రైతులు



జె. పంగులూరు: ఎండిపోయిన శనగ పైరును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు, రైతులు

జె. పంగులూరు: శనగ పైరులో వేరుకుళ్ళు, ఎండు తెగుళ్ల ఉన్నాయని, వీటి నిర్మూలనకు రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని గుంటూరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ లామ్ ఫాం శాస్త్రవేత్తలు కోరారు. శుక్రవారం మండలంలోని చందలూరు గ్రామంలో శనగ పైరును తెగుళ్ల శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మనోజ్ కుమార్, కీటక శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. గోపాలస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సిలీంద్రాలు సహజంగా భూమిలో ఉంటాయని ఇవి మొక్కలు వేసేటప్పుడు వేరు దగ్గరకు చేరి పోషకాలు తీసుకొని అభివృద్ధి చెంది ఒక మొక్క నుంచి మరో మొక్కకు చేరుతుందని తెలిపారు. తెగుళ్ళకు కారకమైన శిలీంద్రాన్ని ట్రైకో డర్మ విరిడి తినేస్తుందని అందువలన పంటను కాపాడుకునే అవకాశం ఏర్పడుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. పలువులు రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తల దగ్గర నివృత్తి చేసుకున్నారు. మండల వ్యవసాయాధికారి డి. సుబ్బారెడ్డి, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, రైతులు పెంట్యాల రామలింగస్వామి, బెల్లంకొండ శ్రీధర్‌బాబు, మురకొండ సుబ్బారావు, ఎర్రమనేని శేషారావు, చిల్లా బత్తిన సుబ్బారావు, పెంట్యాల రవీంద్రబాబు, పెంట్యాల మల్లికార్జునరావు, రావూరి సుబ్బారావు, నాదెండ్ల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు: మిర్చి పంట సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి జన్నె మ్మ అన్నారు. మండలంలోని ద్రోణాదులలో ఆమె మిర్చి పంటలను పరిశీలించి స్థానిక రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం మిరప పంటలో నల్ల తామర పురుగు, కాయ మచ్చ తెగుళ్ల సమస్యలుగాన్నాయన్నారు. తెగుళ్ల నివారణ, అధిక దిగుబడులకు అవసరమైన పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో హార్టికల్చర్ కన్సల్టెంట్ కె. విష్ణుమూర్తి ఉద్యానవన శాఖ మండల అధికారి బి. హనుమంతు నాయక్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

చీరాల టౌన్: సీజనల్ వ్యాధులకు గురికాకుండా ఉండాలంటే ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈపురుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీదేవి సూచించారు. మండలంలోని చీరాలనగర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం ఈపురుపాలెం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించి 62 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా నిర్వహించిన ఆరోగ్య, అవగాహన సదస్సులో వైద్యులు మాట్లాడారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని, వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుతూ పొడవాటి దుస్తులు ధరించాలని, కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతిఒక్కరూ కాల్షియం ఎక్కువగా ఉండే రాగిజావ, ఖర్జూరం, పాలు, కోడిగుడ్లను ఆహారాన్ని తీసుకోవడం వలన కీళ్లనొప్పులు, నీరసం ఉండదన్నారు. సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సభ



గ్రూప్ డ్యాన్స్ వేస్తున్న పాఠశాల బాలికలు

యద్దనపూడి: పర్చూరులోని ఆక్స్‌ఫర్డ్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రాత్రి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ, పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పాఠశాల చైర్మన్ జి. సుబ్బారావు, చైర్‌పర్సన్ నాగమల్లేశ్వరి, సెక్రటరీ.. కరస్పాండెంట్ నాదెండ్ల లక్ష్మయ్య చౌదరి, అకడమిక్ డైరెక్టర్ వై. సుబ్బరామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్‌కే షఫియా పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి అంకురార్పణ





కొణిదెన హోమంలో భక్తులు

బల్లికురవ: బ్రహ్మకుండం వద్ద వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి 5వ వార్షిక శాంతి కల్యాణోత్సవానికి శుక్రవారం అంకురార్పణ చేశారు. వేదపండితులు పి. నవీన్‌కుమార్ శర్మ, ఎ. శాయిరామ శర్మ బృందంచే గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసన, మండపారాధన నిర్వహించారు. శనివారం ఉదయం సుదర్శన హోమం, రుద్రాభిషేకం, సుబ్రమణ్యేశ్వరునికి అభిషేకం, వల్లీదేవసేన సమేత సుబ్రమణ్యేశ్వరస్వామి శాంతి కల్యాణం, అన్న సంతర్పణ సాయంత్రం కొణిదెన ఆ పంచాయతీలోని గంగపాలెం గ్రామాల్లో గ్రామోత్సవం చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు,
ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో రూలు 8 ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 11.03.2025న ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఐందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువున తెలుపబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.03.2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

మేదరమెట్ల బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ నాగేంద్ర | ఫోన్ నెం. 9030006561

1 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : (1). శ్రీ అదుసుమల్లి వెంకట నరసయ్య (ఋణగ్రహీత), తండ్రి: సుబ్బారావు, ఇంటి డి.నెం. 9-12, 9వ వార్డు, మేదరమెట్ల, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523212. (2). శ్రీమతి అదుసుమల్లి శివ నాగ మల్లేశ్వరి(సహ-ఋణగ్రహీత), భర్త: వెంకట నరసయ్య, ఇంటి డి.నెం. 9-12, 9వ వార్డు, మేదరమెట్ల, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్-523212.
డిమాండ్ నోటీసు తేది : 25.09.2024, స్వాధీనత నోటీసు తేది: 11.12.2024
బకాయి మొత్తం: రూ. 20,06,905 (అక్షరాల ఇరవై లక్షల ఆరు వేల తొమ్మిది వందల ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
బాపట్ల జిల్లా, కొరిసపాడు మండలం, మేదరమెట్ల, బొద్దువానిపాలెం, మేదరమెట్ల గ్రామ సర్వే నెం. 595, పాత డోర్ నెం. 9-147, కొత్త డోర్ నెం. 16-102, శ్రీ అదుసుమల్లి వెంకట నరసయ్య మరియు శ్రీ అదుసుమల్లి శివ నాగ మల్లేశ్వరి గారికి చెందిన 70.83 చ॥గ॥ లేదా 59.22 చ॥మీ॥ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ బిల్డింగ్ (క్రింద & మొదటి అంతస్తు) యావత్తు ఆస్తికి హద్దులు: ఉత్తరం: గంధంసెట్టి వెంకటేశ్వర్లుతో గల ఉమ్మడి ప్రహరీ గోడ, తూర్పు: కర్నాటి పార్థసారథి యొక్క ఇల్లు, పడమర: పల్లేటి సుజాత గారి ఇల్లు, దక్షిణం: బజారు.
రిజర్వు ధర: రూ. 22,85,000/- | ధరావత్తు: రూ. 2,28,500/- | బిడ్ పెంపుదల: రూ. 22,850/-

చీరాల బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ యహోషువ తెల్ల | ఫోన్ నెం. 9502197250

2 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు): (1). శ్రీమతి. జంజనం వెంకటేశ్వరి (ఋణగ్రహీత), చిరునామా-1: భర్త: మురళీ కృష్ణ, లక్ష్మి ఐరన్ & సిమెంట్స్ పైన, వాడరేవు బస్టాప్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల జిల్లా-523157. చిరునామా-2: మెస్సర్స్. నందిని ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: శ్రీమతి. జంజనం వెంకటేశ్వరి, అభిరుచి రెస్టారెంట్ దగ్గర, ఛాక్ సర్కిల్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల జిల్లా-523155. (2). శ్రీ. జంజనం మురళీ కృష్ణ (హామీదారు), చిరునామా-1: తండ్రి: జంజనం చలపతి రావు, హెచ్ నెం.21-1-28, ఆంధ్ర రత్న రోడ్డు, కార్ స్టాండ్ ఎదురుగా, పేరాల, చీరాల, బాపట్ల జిల్లా-523157. చిరునామా-2: మెస్సర్స్. నందిని ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్: జంజనం వెంకటేశ్వరి, అభిరుచి రెస్టారెంట్ దగ్గర, ఛాక్ సర్కిల్ దగ్గర, పేరాల, చీరాల, బాపట్ల జిల్లా-523155.
డిమాండ్ నోటీసు తేది: 27.08.2024 స్వాధీనత నోటీసు తేది: 27.11.2024
బకాయి మొత్తం: రూ. 10,56,675 /- (అక్షరాల పది లక్షల యాభై ఆరు వేల ఆరు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, అక్కయ్యపాలెం పంచాయతీ, లక్ష్మీపురం, జాండ్రపేట డొంక, ప్లాట్ నెం.1, సమీప డి.నెం.6-115, సర్వే నెం. 71/8 లో శ్రీమతి జంజనం వెంకటేశ్వరి, భర్త: జంజనం మురళీ కృష్ణ పేరున గల 408.25 చ॥గ॥ విస్తీర్ణంలోని భూమి & ఇండస్ట్రీ షెడ్ యావత్తు. హద్దులు: తూర్పు: నల్లమోతు బాల శంకరరావు మొ॥ వారి ప్లాట్ నెం.2 మరియు 4 – 71.06 అ॥లు, పడమర: కొల్లా రత్తయ్య – 66.06 అ॥లు, ఉత్తరం: డొంక – 52.00 అ॥లు, దక్షిణం: సోనా పోరంబోకు – 54.06 అ॥లు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.2595/2015 తేది 03.06.2015)
రిజర్వు ధర: రూ. 23,08,000/- | ధరావత్తు: రూ. 2,30,800/- | బిడ్ పెంపుదల: రూ. 23,080/-

సింగరాయకొండ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ రాజీవ్ చక్రవర్తి | ఫోన్ నెం. 8210009657

3 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు): 1). శ్రీ పానం వెంగయ్య, తండ్రి. పి. జయరాములు, 22-4-11, నాంచారమ్మ కాలనీ, కందుకూరు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) శ్రీ మారతాటి హరి ప్రసాద్, తండ్రి. ఎమ్. వెంకటేశ్వర్లు, 5-5-69, వెంకపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా. 3) శ్రీ షేక్ రఫీ, తండ్రి: షేక్ సమదాని, 11-2-138, కొత్తకట్ట, కందుకూరు, ప్రకాశం జిల్లా.
డిమాండ్ నోటీసు తేది: 16.03.2022 స్వాధీనత నోటీసు తేది: 05.10.2024
బకాయి మొత్తం: రూ. 12,43,089/- (అక్షరాల పన్నెండు లక్షల నలభై మూడు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
ఆస్తి నెం.1: ఐటమ్ నెం.1 (ప్లాట్ నెం.2 & 3) : ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్ఓ, మహాదేవపురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 2 మరియు 3, సర్వే నెం. 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 191 6/9 చ॥గ॥ లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి: షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.9, పడమర : 20 అ॥ల బజార్, ఉత్తరం: ప్లాట్ నెం.1, దక్షిణం: ప్లాట్ నెం.4.
ఐటమ్ నెం.2 (ప్లాట్ నెం.5) : ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్ఓ, మహాదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.5, సర్వే నెం. 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 63 8/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 12, విస్తీర్ణం 19.02 అ॥లు, పడమర : 20 అ॥ల బజార్, విస్తీర్ణం 19.2 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 4, విస్తీర్ణం 30 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం. 6, విస్తీర్ణం 30 అ॥లు.
ఐటమ్ నెం.3 (ప్లాట్ నెం.6) : ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్ఓ, మహాదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.6, సర్వే నెం. 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 42 5/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.13, విస్తీర్ణం 19.02 అ॥లు, పడమర : 20 అ॥ల బజార్, విస్తీర్ణం 19.2 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.5, విస్తీర్ణం 30 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.7, విస్తీర్ణం 20 అ॥లు.
ఐటమ్ నెం.4 (ప్లాట్ నెం.27) : ప్రకాశం జిల్లా, కందుకూరు యస్ఆర్ఓ, మహాదేవ పురం గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 27, సర్వే నెం. 748, 749 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1.72 సెంట్లులోని విస్తీర్ణం 192 5/9 చ॥గ॥లులోని ఖాళీ స్థలంతో పాటు ఏదైనా నిర్మాణంతో అన్ని ఈజిమెంటరీ హక్కులతో ఉన్న శ్రీ షేక్ రఫీ, తండ్రి. షేక్ సమదాని గారికి చెందినది. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 40, విస్తీర్ణం 38.06 అ॥లు, దక్షిణం: 20 అ॥ల బజార్, విస్తీర్ణం 45 అ॥లు, పడమర : 20 అ॥ల బజార్, విస్తీర్ణం 38.06 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 28, విస్తీర్ణం 45 అ॥లు. మొత్తం స్థలం విస్తీర్ణం 490.63 చ॥గ॥. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 6152/2015 తేదీ 28.12.2015) (లాటిట్యూడ్: 15.212243, లాంగిట్యూడ్: 79.921372)
రిజర్వు ధర: రూ. 9,39,000/- | ధరావత్తు: రూ. 93,900/- | బిడ్ పెంపుదల: రూ. 9,390/-

4 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు): 1) శ్రీ ఊరగుంట శ్రీను, తండ్రి. వి. పాండురంగా రావు, డి.నెం. 278, గోపాల్ నగర్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ చిమట కోటేశ్వర రావు, తండ్రి. సిహెచ్. కొండయ్య, డి.నెం.1-34, పాత సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 3) శ్రీ కొట్టె జాలయ్య, తండ్రి. కె. నరసింహా రావు, డి.నెం. 1-133, పాత సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. డిమాండ్ నోటీసు తేది: 07.03.2024 స్వాధీనత నోటీసు తేది: 05.10.2024
బకాయి మొత్తం: రూ. 10,11,468/- (అక్షరాల పది లక్షల పదకొండు వేల నాలుగు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 99, సర్వే నెం. 492/1 వద్ద గల 206 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ చిమట కోటేశ్వర రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : పంచ బాట, విస్తీర్ణం 35.6 అ॥లు, పడమర : ప్లాట్ నెం. 90 యొక్క స్థలం, విస్తీర్ణం 35 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం. 98 యొక్క స్థలం, విస్తీర్ణం 56.6 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.100 యొక్క స్థలం, విస్తీర్ణం 35.6 అ॥లు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.5443/2008 తేది 15.04.2018) (లాటిట్యూడ్: 15.2402N, లాంగిట్యూడ్: 80.0373E).
రిజర్వు ధర: రూ. 2,81,000/- | ధరావత్తు: రూ. 28,100/- | బిడ్ పెంపుదల: రూ. 2,810/-
ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం. 59, సర్వే నెం. 498-ఎ 1సి మరియు 491/1 వద్ద గల 269 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కొట్టె జాలయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 45 యొక్క స్థలం, విస్తీర్ణం 39 అ॥లు, పడమర : బజార్, విస్తీర్ణం 39 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.58 యొక్క స్థలం, విస్తీర్ణం 59.9 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం. 60 మరియు 61 యొక్క స్థలం, విస్తీర్ణం 59.9 అ॥లు. (లాటిట్యూడ్: 15.2403N, లాంగిట్యూడ్: 80.0370E).
రిజర్వు ధర: రూ. 3,52,000/- | ధరావత్తు: రూ. 35,200/- | బిడ్ పెంపుదల: రూ. 3,520/-

5 ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు): 1) మెస్సర్స్ శ్రీ మహాలక్ష్మి సీడ్స్, ప్రొప్రయిటర్ : గోరంట్ల అరుణ, సర్వే నెం. 1127 – 1, టంగుటూరు గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523274. 2) శ్రీమతి గోరంట్ల అరుణ, భర్త. గోరంట్ల శ్రీనివాసులు, డోర్ నెం. 3-584, చిరికూరపాడు గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా-523274.
డిమాండ్ నోటీసు తేది: 12.07.2024 స్వాధీనత నోటీసు తేది: 07.10.2024
బకాయి మొత్తం: రూ. 75,81,848/- (అక్షరాల డెబ్బై ఐదు లక్షల ఎనభై ఒక్క వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి జమకాని వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.
అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
ప్రకాశం జిల్లా, ఒంగోలు యస్ఆర్ఓ, టంగుటూరు గ్రామం మరియు మండలం, పమిడి ఆర్గానిక్ ఫార్మ్ దగ్గర, సర్వే నెం. 1127/1 నందు ఎ. 6.97 సెంట్లులో ఎ. 1.31 సెంట్లులో ఎ. 0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥లు స్థలంలోని భూమి మరియు ఎసి షీట్ గోడౌన్ నిర్మాణంతో ఉన్న మెస్సర్స్ శ్రీ మహాలక్ష్మి సీడ్స్, ప్రొప్రయిటర్ : గోరంట్ల అరుణ గారికి చెందినది. హద్దులు: తూర్పు : పోతుల నరసింహారావు గారి భూమి, ఇందులో 86 అ॥లు 5.1/2 అంగుళములు, పడమర : సర్కార్ డొంక, ఇందులో 86 అ॥లు 5.1/2 అంగుళములు, ఉత్తరం : రవి సుబ్బరత్నమ్మ గారి భూమి, ఇందులో 201 అ॥లు 11.1/2 అంగుళములు, దక్షిణం: కొమ్ము నరసింహం గారి భూమి, ఇందులో 201 అ॥లు 11.1/2 అంగుళములు. (రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం.8380/2019, తేది 27.09.2017)(లాటిట్యూడ్: 15.331359, లాంగిట్యూడ్: 80.040472).
రిజర్వు ధర: రూ. 39,26,000/- | ధరావత్తు: రూ. 3,92,600/- | బిడ్ పెంపుదల: రూ. 39,260/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 05.02.2025, సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
స్థలం: ఒంగోలు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు